సంతలో పండుగ సందడి

ఆమనగల్లు: విజయదశమిని పురస్కరించుకుని క్రయవిక్రయదారులతో దుకాణ సముదాయాలు కిటకిటలాడాయి. వాహనాల రాకపోకలతో రహదారుల్లో రద్దీ నెలకొంది. ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం సంతలో కొనుగోలు దారులతో సందడిగా మారగా.. ప్రయాణికులతో ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. హైదరాబాద్- శ్రీశైలం హైవేపై వాహనాలు క్యూకట్టాయి.



ఇబ్రహీంపట్నం: మహిషాసురమర్దిని అలంకరణలో రాజరాజేశ్వరి



యాచారం: నందివనపర్తిలో..



ఆమనగల్లు: దుర్గామాత సన్నిధిలో సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు



కడ్తాల్: మైసిగండిలో హోమం నిర్వహిస్తున్న భక్తులు



కడ్తాల్: మైసిగండిలో మహిషాసురమర్దినిగా అన్నపూర్ణేశ్వరి



ఆమనగల్లు: మహిషాసురమర్దినిగా కన్యకా పరమేశ్వరి

జయజయహే మహిషాసుర మర్దిని

- ముగిసిన దేవీ శరన్నవరాత్రోత్సవాలు
- ప్రత్యేక పూజలు చేసిన భక్తజనం
- నేడు విజయదశమి

ఇబ్రహీంపట్నం/ఆమనగల్లు/కడ్తాల్/యాచారం: దేవీ శరన్నవరాత్రోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు నవరాత్రులు ఘనంగా జరిగాయి. పదోరోజు శనివారం విజయదశమి(దసరా) పండుగను జరుపుకోవడానికి ప్రజలు సమాయత్తమయ్యారు. ఎనిమిది రోజుల్లో రోజుకో రూపంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమివ్వగా.. తొమ్మిదో రోజైన శుక్రవారం మహిషాసుర మర్దినిదేవిగా అనుగ్రహించింది. వేడుకల్లో భాగంగా పట్నంలోని ఈశ్వరాంజనేయ ఆలయంలో రాజరాజేశ్వరిమాత, ఆమనగల్లు పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో కన్యకాపరమేశ్వరి, భక్తమార్కండేయస్వామి గుడిలో రాజరాజేశ్వరిదేవి, కడ్తాల్ మైసిగండి, శివరామాలయంలో అన్నపూర్ణేశ్వరి, యాచారం నందివనపర్తిలో జ్ఞాన సరస్వతి.. మహిషాసుర మర్దినిదేవిగా భక్తులకు కనువిందు చేశారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన, హోమాలు చేశారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

కడ్తాల్: మండల పరిధి మైసిగండి గ్రామ పంచాయతీ ఎల్లమ్మతండా కాలనీ, పదుశ్రీ కాలనీల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. ఆయా కాలనీల్లో నిత్యం వోల్టేజీ సమస్య తలెత్తుండటంతో స్థానిక నాయకులు, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఏఈ నరేందర్ శుక్రవారం కాలనీల్లో పర్యటించి, సమస్య తెలుసుకున్నారు. పీసీసీ సభ్యుడితో కలిసి 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేశారు. లో వోల్టేజీ సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జవహర్‌లాల్‌నాయక్, హీరాసింగ్, కిషన్‌నాయక్, గోపాల్‌నాయక్, రాజునాయక్, హర్యానాయక్, నరేశ్, వెంకటయ్య, బాష నాయక్ తదితరులు ఉన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

■ గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9948779955 [G-9334]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ Sft రేట్లతో (1499-1799) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతి తక్కువ సమయంలో నిర్మిస్తాం. Ph: 9676804219 [HA-98601]

FLAT FOR SALE

■ Sai Teja Challa Elite, Thukkuguda E, W, N/F 2 & 3BHK (1150 & 1895S.Ft) 8008747444 / 9010047444 Dussehra Festival Offer No GST & Ready To Move [HA-98706]

■ Bumper Festival offer-2/3 BHK HMDA RERA Flats in Kuntloor near Hayathnagar. Possession in 6 months. 9440632043 [SCA24000376]

■ HMDA & RERA Approved Gated Community Villas at Ankusapur near Ghatkesar ORR to 6 km only 140 Sqyds 2BHK 60 Lakhs Limited offer for 1st 10 Villas Ph: 9494292749 [SCA24000364]

■ Commercial Space 8,500 Per Sft- Residential Flats 6,500 Per Sft 35 Floors Gated Community @Malakpet. Direct Main Road, Bookings Start hurry. 8121107121. [HA-14846]

■ Apartments with 15 units 2 BHK Flats with total builtup area of 15700 Sq.ft Sale near Taj hotel in Tirupati. Useful for home stay Accomdations for Immediate possession. Interested buyers. Pls Cont: 9392174441, 8179070775 [T-3215]

HOUSE FOR SALE

■ 168 Sq.yds G+1, W/F, Independent House, Ananthaveni Nagar, Cricket Ground, Vanasthalipuram. Ph: 9849401891, 9700515521, +1 704-615-9893 [HA-2946]

■ Independent House 150 Sq.yds, G+1, 4 Bed Rooms At Nandihills Colony, Near Bommalagudi, Hayathnagar. Rs. 94 Lacks. Ph: 9866424722, 9392090953. [HA-14848]

LAND FOR SALE

■ NSP ఫార్మ్ ల్యాండ్ 800/- రూ॥ గజం. 8,45,000/-. రూ॥. 1064 గజాలు తీసుకుంటే 12 సం॥లకు ఒక కోటి రూ॥ వస్తుంది. సంప్ర॥ 9014561287 [H-783355]

HMDA VILLA PLOT
SANKARAPALLY TOWN
SARK GREEN TOWN HOMES
HMDA Final Approved, 220 Sq.yds
PLOT FOR SALE
Suitable for Ready to Villa Construction
Rs:28000/- per sq yd
8374988887

■ 4000 Syds Residential / Commercial Land @ Beeramguda, Nr. Praneeth Pranav Knightwoods Villas @ Hyd Ph: 6304700399 [SCA24000344]

LEASE / RENT

■ మంచి రన్నింగ్‌లో ఉన్న 800 SFT 2 బెడ్స్ క్లినిక్ (Sree Sai Durga Poly Clinic) అన్ని మెడికల్ ఎక్విప్‌మెంట్స్ & ఫర్నిచర్‌తో కలిపి లీజ్/ రెంట్‌కు కలదు. @ సాయిరాం నగర్ కాలనీ - కాప్రా. ఫోన్: 8555884020 [HA-706]

PLOT FOR SALE

■ దసరా ఆఫర్ 999/-తో ప్రొడక్ట్ కొనండి. 121 గజాల ప్లాటు పొందండి. 60 వేలకే 6 లక్షల విలువ గల DTCP ప్లాట్ పొందండి. 9908911536 [SCA24000371]

■ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీ నగర్ టౌన్, AIMS అతి సమీపంలో HMDA & RERA అప్రూవ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే॥క॥, ఆల్ డె॥, స్పాట్ రిజి॥, బ్యాంకు లోన్, ఫ్రీ సైట్ విజిట్. ఫోన్: 9989032598 [HA-4403]

■ యాదగిరిగుట్ట, షాద్ నగర్, సంగారెడ్డి, సదాశివపేట, షాబాద్ లో ప్లాట్స్ అమ్మకానికి కలవు. సుధారాణి. ఫోన్ : 9618081560, 6281387190 [SCA24000379]

■ VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, AP CRDA ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర: 93985 76997 [B-93]

■ కేవలం 3,59,000 వేలకే 121 గజాలు ప్లాట్, యాదగిరిగుట్ట దగ్గరలో, నెమల, స్పాట్ రిజిస్ట్రేషన్‌పై 3gr బంగారం ఉచితం. మీ పెట్టుబడి డబుల్ గ్యారంటీ. 24 months EMi. 7842408719 [HA-8024]

■ దసరా ఆఫర్: 2,50,000/- లకే 11 సెంట్లు (4.4 గుంటలు) 532 గ॥ ప్రకాశం జిల్లా, అద్దంకి దగ్గర 48 ఎర్రచందనం మొక్కలతో ఫామ్‌ల్యాండ్ అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 95234 56789. [B-1248596]

■ గజము 2500/- మాత్రమే విజయవాడ హైవే, నార్కట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, కాటేజీ మరియు 30 పండ్ల మొక్కలు 30 ఎర్రచందనం మొక్కలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్ అమ్మబడును. సంప్ర॥ పి.వి.రావు. 9390261598 [HA-1154]

■ యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంకు లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రీసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్స్, అన్ని వసతులతో. Ph: 8106340199 [HA-14723]

FLAT FOR SALE
- 2BHK, 936 Sq.ft,
- 43.5 sq.yards UDS,
- Car Parking, North Face
- Flat No: 302,
- Simhadri Tower's At Madhavi Nagar, KPHB
- Two sides 30' Roads

Ph: 90141 35437
Timings: 10Am to 7:00p.m.

■ JB ఇన్‌ఫ్రా సాగర్ హైవే ఆదిభట్ల & ఇబ్రహీంపట్నం HMDA ప్లాట్స్ 15,000/- & విజయవాడ హైవే 13,000. Ph: 9666715708 [SCA-24000272]

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్:9100329739 [800515]

BUSINESS OFFER

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్న, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9398709618 [H-796641]

INSURANCE

■ SBI Life:- GUARANTEED INCOME (PENSION) Upto 100 years & 1 Crore Financial protection for your Wife & Kids & Health insurance policy Call: 9398143903 [H-804873]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I Yogitha Jain Seloth W/o, Seloth Chaganlal Jain R/o 8-3-231/b/17 Sri Krishna Nagar Yousufguda,hyderabad 500045 have changed my name to Yogitha Jain. [DA-38436]

OLD AGE HOME

■ వృద్ధులు, NRI'S, విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, దీర్ఘకాలిక మంచాన నున్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్. ఉప్పల్ & ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'x' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715 [H-783357]

TOURS & TRAVELS

■ కాశీ నేపాల్ యాత్రలు 15 Oct 12రో 20 యా కాశీ రామేశ్వరం Nov 2, 17 రో 24 యా టిఫిన్ + భో+ వసతితో 50% డిస్కౌంట్ మా టూర్ Hyd. Ph: 9493652100, 6304230161 [SCA24000278]

Wanted

■ వంట, ఇంటి పని, పిల్లలను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్ టేకర్స్ పంపబడును. 6309807798 / 9121099519 స్త్రీ/పు వర్కర్స్ కావలెను [SCA24000380]

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను పిల్లలను చూసుకొనుటకు ఇంటి/వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 20K. Ph: 8977639662, 8977639663 [H-796283]

■ Iconic Infra: HMDA & DTCP ప్రాజెక్ట్స్ శ్రీశైలం, సాగర్, విజయవాడ హైవేల్లో మార్కెటింగ్‌కు M/F కావలెను. ఫ్రీ ట్రైనింగ్, కమీషన్, విదేశీయానం. Ph: 9154102338 [HA-10867]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692 [M-1185476]

■ విజయవాడలో పేషెంట్‌లని, పెద్దవారిని వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు నర్సులు (ANM, GNM) హాస్పిటల్స్‌లో పనిచేసిన ఆయాలు, హోమ్‌కేర్‌లో అనుభవమున్న కేర్ టేకర్స్ కావలెను. జీతం 16K-26K కాల్ / వాట్సప్ ✆ 91608 35559, 98850 25559 [B-264]


■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 04040123376 [H-800508]

FACULTY TEACHERS

■ హయత్ నగర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఉంటూ క్లీనింగ్ పనికై పనివారు (ఫ్యామిలీ) ట్యూటర్స్ కావలెను. జీతం + వసతి + భోజనం. ఫోన్: 8790998430 [SCA24000342]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.





జేసీబీని అడ్డుకున్న రైతుల అరెస్టు

కొందుర్గు: ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయనున్న పొలం తమదని జేసీబీలను అడ్డుకోబోయిన రైతులను పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొందుర్గు శివారు సర్వే నంబర్ 109లో పాఠశాల భవన నిర్మాణం కోసం అధికారులు రెండు రోజులుగా స్థలాన్ని చదును చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిపూజ చేయనుండగా.. ఈ సర్వే నంబర్‌లో తమకు 11 ఎకరాల అసైన్డ్ భూమి ఉందని కొందుర్గుకు చెందిన రైతులు సున్నాల శ్రీనివాసు, సున్నాల నర్సింహులు, సున్నాల చిన్న రాములు, సున్నాల రామచంద్రయ్య ఉదయం జేసీబీలను అడ్డుకోబోయారు. దీంతో పోలీసులు


పోలీస్‌స్టేషన్‌లో బాధిత రైతులతో బీఆర్‌ఎస్ నాయకులు

వారిని అరెస్టు చేసి, జిల్లేడ్ చౌదరిగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారిని బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించారు. బాధిత రైతులకు అండగా ఉంటామని, ప్రభుత్వ నియంతృత్వాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి పోల్కంపల్లి గ్రామానికి చెందిన 9 మందికి రూ.3.73 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ రూ.5 లక్షలు ఉంటే.. రూ.10 లక్షలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెంచారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

ప్రభుత్వం అమలు చేస్తుందని, త్వరలోనే మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనుందని వెల్లడించారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో పట్నంను మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, వెంకటేశ్‌గౌడ్, లక్ష్మయ్య, రవి నాయిబ్రహ్మణ్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, అనిల్‌గౌడ్ శివప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ఆమనగల్లు: మండల పరిధి పోలెపల్లి గ్రామంలో శుక్రవారం పోలెపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు అభినవ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఆయన క్రికెట్ కిట్‌ను అందజేశారు.



కుర్మిద్దలో దుర్గమ్మకు బోనాలు


బోనాలతో మహిళలు

యాచారం: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కుర్మిద్ద గ్రామంలో మహిళలు కనక దుర్గమ్మకు బోనాలు చేశారు. నెత్తిన బోనంతో డప్పుచప్పుళ్ల నడుమ ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి వెళ్లారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

తలకొండపల్లి: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంపీపీ మాజీ సభ్యుడు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలని సూచించారు. మండల పరిధి చీపునుంతల్లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దర్గమాతా మండపంలో ఆయన శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, శాలువాతో సన్మానించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదే విధంగా దేవుని పడకల్‌ల్లో భక్తులు దుర్గమ్మను దర్శించుకొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. కార్యక్రమంలో శతాబ్ది టౌన్‌షిప్ ఎండీ కాసు శ్రీనివాసురెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం, నరోత్తంరెడ్డి, బాల కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





